కాండం

1. నేలపై నిలువుగా పెరుగుతూ కనబడే మొక్క భాగం?

జ. కాండం

2. కాండం నుంచి పత్రం వచ్చే భాగం?

జ. కణుపు

3. లోపలి భాగాలను రక్షించే కాండం పై భాగం?

జ. బెరడు

4. లేత కాండం రంగు?

జ. ఆకుపచ్చ

5. ముదిరిన కాండం రంగు?

జ. గోధుమ వర్ణం

6. వేర్లకు, ఆకులకు మధ్య సంబంధాన్ని ఏర్పరిచేది?

జ. కాండం

7. ఎడారి మొక్కల్లో కిరణజన్య సంయోగ క్రియ జరిపే భాగం?

జ. కాండం

8. చెరకు, పసుపు, అల్లం, బంగాళా దుంప, నీరుల్లి మొక్కల్లో ఆహారం నిల్వ ఉండే భాగం?

జ. కాండం

9. ఎగబాకే మొక్కలకు ఆధారాన్నిచ్చేది?

జ. కాండం

10. కాండాగ్రంలో అనేక శాఖలు విస్తరించి ఉండే కాండం?

జ. చత్రాకార కాండం, ఉదాహరణ: టామరిండస్, మర్రి

11. కాడెక్స్(మాను)మొక్కలకు ఉదాహరణ?

జ. బోరాసస్(తాటి), కోకాస్(కొబ్బరి), ఫోనిక్స్(ఖర్జూరం)

12. తృణకాండం ఉన్న మొక్కలు?

జ. వెదురు, మొక్కజొన్న

13. మిథ్యాకాండం ఉన్న మొక్కలు?

జ. అరటి, మెట్ట తామర

14. కొక్కేల సహాయంతో ఎగబాకే మొక్కలనేమంటారు?

జ. స్ట్రాగర్లు. ఉదాహరణ: ఆర్టబోట్రిస్, బోగన్ విల్లియా

15. పెద్ద వృక్షాలను ఆధారం చేసుకొని ఎగబాకే ధృడకాండాలు ఉన్న మొక్కలనేమంటారు?

జ. లయేన్లు. ఉదాహరణ: బాహీనియా, వెంటిలాగో, నీటమ్

16. ద్విభాజీ శాఖీభవనం ఉన్న మొక్కలు?

జ. శైవలాలు, బ్రయోఫైట్లు, టెరిడోఫైట్లు

17. అనిశ్చిత శాఖీభవనాన్ని ఏమంటారు?

జ. మద్యాభిసార శాఖీభవనం

18. నియమిత లోతులో క్షితిజ సమాంతరంగా పెరిగే భూగర్భ కాండాన్ని ఏమంటారు?

జ. కొమ్ము. ఉదాహరణ: జింజిబర్ అఫిసినాలిస్(అల్లం), మ్యూసా(అరటి)

19. నియమిత లోతులో నిట్ట నిలువుగా పెరిగే భూగర్భ కాండ రూపాంతరాన్ని ఏమంటారు?

జ. కందం. ఉదా: కోలకేశియా, కాల్చికమ్

20. దుంప కాండాలకు ఉదాహరణ?

జ. బంగాళా దుంప

21. సంక్షిప్త భూగర్భ కాండం చుట్టూ పొలుసాకులు, పత్రపీఠాల్లో ఆహారం నిలువ ఉంటే దాన్ని ఏమంటారు?

జ. లశునం. ఉదా: ఎలియం సెపా(నీరుల్లి), ఎలియం సటైవం(వెల్లుల్లి)

22. పత్రాలు రసభరితంగా ఉండే కంచుకిత లశునానికి ఉదాహరణ?

జ. నీరుల్లి

23. కంచుక రహిత లశునానికి ఉదాహరణ?

జ. వెల్లుల్లి(ఎలియా సటైవం)

24. ఉప వాయుగత కాండ రూపాంతరాలు ?

జ. 1) రన్నరులు 2)స్టోలిన్‌లు 3) సక్కర్స్ 4) ఆఫ్‌సెట్స్

25. రన్నరులకు ఉదాహరణ?

జ. హైడ్రోకొటైల్, ఆక్సాలిస్

26. స్టోలెన్ కాండం కలిగిన మొక్కలు?

జ. జాస్మినమ్, రోజా, నీరియమ్

27. ఆఫ్‌సెట్ మొక్కలకు ఉదాహరణ?

జ. పిస్టియా, ఐకార్నియా

28. సక్కర్‌లు లేదా పిలక మొక్కలకు ఉదాహరణ ?

జ. అరటి, చామంతి, పుదీన

29. హరితం కలిగి, కిరణజన్య సంయోగ క్రియ జరిపే కాండాన్ని ఏమంటారు?

జ. పత్రాభకాండం. ఉదాహరణ: ఒపన్షియ, కాజురైనా

30. ఒకే కణుపు నడిమి ఉన్న పత్రాభ కాండాలను ఏమంటారు?

జ. క్లాడోడ్. ఉదాహరణ: ఆస్పరాగస్ రస్కస్

31. అతిపెద్ద శాఖీయ మొగ్గ?

జ. కాబేజీ

32. పత్రాపరిస్థిత మొగ్గలకు ఉదాహరణ?

జ. బ్రయోఫిల్లం, బిగోనియా, కార్డమైన్

33. ఫెర్న్ మొక్కల్లో సాధారణంగా ఉండే కాండ రూపాంతరం?

జ. కొమ్ము

34. అరటిలో ఉండే కాండాన్ని ఏమంటారు?

జ. ఆనృత కాండం.

35. బలహీన కాండం నేల మీద పెరుగుతూ కణుపుల వద్ద అబ్బురపు వేళ్లు, పత్రాలు ఉన్నవి ?

జ. రన్నరులు

36. భూమికి దగ్గరగా ఉన్న శాఖలు భూమిని తాకే చోట అబ్బురపు వేర్లు ఏర్పడితే వాటినేమంటారు?

జ. స్టోలెన్‌లు

37. ఒకే కణుపు నడిమి కలిగిన బలహీన ఉపవాయుగత కాండ రూపాంతరాన్ని ఏమంటారు?

జ. ఆఫ్‌సెట్